
2 లో..

అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం






## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 10 జూన్ 2026 పేజీలు : 14


### పాఠశాలలు, హాస్టళ్లలో చిన్న చిన్న

# మరమ్మతులు పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**


2 లో..

పాఠశాలల పునః ప్రారంభంలోపే పాఠశాలలు, హాస్టళ్లలో చిన్న చిన్న మరమ్మతులు పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, అనుముల మండలం కేంద్రం హాలియాలో పలు విద్యాసంస్థలను, హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

### ఎస్ఐఆర్ కార్యక్రమంలో

# బిఎల్ఏ ల దే కీలక పాత్ర

**– శాసనమండలి విప్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**



**హాలియా,జూన్9(ప్రజా జ్యోతి)**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు ( బిఎల్ఎ లు) అత్యంత కిలక పాత్ర పోషించాలని నల్లగొండ పార్లమెంట్ (ఎస్ఐఆర్) ఇంచార్జ్ ఎమ్మెల్సీ,ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ పిలుపునిచ్చారు. మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటు మన హక్కు దానిని కాపాడటమే పి ఎల్ ఎ ల బాధ్యత ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత విలువైనది, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా బూత్ లెవెల్...మిగతా 2లో


10 లో..

# బడిబాటలో 20శాతం అదనపు నమోదు సాధించాలి

### పాఠశాలల్లో పెండింగ్ పనులు

# పూర్తి చేయాలి

**- కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్**

**- జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్**

పాఠశాలల పున: ప్రారంభం లోపే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లో చిన్న చిన్న మరమత్తు పనులను పూర్తిచేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.


2 లో..

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం



**కోదాడ టౌన్ జూన్ 09 (ప్రజాజ్యోతి):**

కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు 200 వ అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు కాసం పురుషోత్తం, హనుమంతరావు, కందగట్ల నవీన్, సౌమ్య, కొండ్లే విజయలక్ష్మి ఇతర దాతలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకులుడి.హనుమంతరావు,వి.క ృష్ణమూర్తి,సెక్రటరీ తిరుపతయ్య,శిరీష,బ్యాటరీచారి ఉమామహేశ్వరరావు,పెద్ది శేషు,ఆకుల పుల్లారావు,క్రాంతి బిఎల్ఎన్ రెడ్డి బి. సత్యం,వి.రామారావు,కె రవి కుమార్,డాక్టర్ శ్రీకాంత్,పీ శ్రీనివాసరావు రామకృష్ణ పవన్,సతీష్,రంగా .శ్రీను,ప్రకాష్,లక్ష్మారెడ్డి, నరేష్, గాంధీ, వి.రాంప్రసాద్, వెంకటకృష్ణ, విశాల్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో బిఎల్ఏ ల దే కీలక పాత్ర

**- శాసనమండలి విప్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**

(మొదటి పేజీ తరువాయి)

ఏజెంట్లు కృషి చేయాలని సూచించారు.భీజెపి కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ సానుభూతి ఓట్లను తొలగించే కుక్క చేస్తుంది. దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలన్న రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్న బూత్ లెవెల్ ఏజెంట్లు బిఎల్వో లు కలసి మన ఓట్లు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మీదే అని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా 304 బూత్ లు ఉన్నాయని ప్రతి 10 బూత్ లకు ఒక ఇన్చార్జ్ ను నియమించామని తెలిపారు.యువత,మహిళలు, గిరిజనులు,దళితులు,మైనార్టీలు, వెనుకబడిన వర్గాల ప్రజలు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చూడాలని సూచించారు.అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ప్రతి ఇంటికి చేరుకొని ప్రజలకు అవగాహన కల్పించాలి.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలు సమర్పించడంలో ప్రజలకు సహాయం చేయాలి.బూత్ స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే ఓటు హక్కును పరిరక్షించాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు పున్నా కైలాస్ నేత కోరారు. మునిసిపల్ చైర్మన్ చింతల



చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రతాప్ రెడ్డి, నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మొహినుద్దీన్,మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి,కృష్ణా నాయక్,సర్వయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి, కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, నకిరేకంటి సైదులు,మాజీ జెడ్పిటిసి రామేశ్వరి,మహిళా అధ్యక్షురాలు సువర్ణ,పద్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలు, హాస్టళ్లలో చిన్న చిన్న మరమ్మతులు పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ జూన్ 09(ప్రజాజ్యోతి ప్రతినిధి): పాఠశాలల పునః ప్రారంభంలోపే పాఠశాలలు, హాస్టళ్లలో చిన్న చిన్న మరమ్మతులు పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, అనుముల





మండలం కేంద్రం హాలియాలో పలు విద్యాసంస్థలను, హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసి సిహెచ్ సి ప్రారంభోత్సవానికి అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బంది తదితర విషయాలపై జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ మాతృతో చర్చించారు. వైద్య పరికరాల నిమిత్తం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 65 లక్షల రూపాయల మంజూరు చేసిన విషయాన్ని డాక్టర్ మాతృ కలెక్టర్ కు వివరించారు. సాధ్యమైనంత త్వరగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కేజీబీవీని తనిఖీ చేసి కేజీబీవీలో టాయిలెట్లు, తాగునీటి వసతి వంటివి సిద్ధం చేయాలని, పాఠశాల ప్రారంభం నాటికి చిన్నచిన్న రిపేర్ పనులన్ని పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్రావును ఆదేశించారు. పక్కనే ఉన్న ఎస్సీ, బీసీ బాలికల హాస్టళ్లను కూడా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎస్ సి గర్ల్స్ హాస్టల్లో మరమ్మత్తు పనులు పరిశీలించారు. కాగా హాస్టల్లో నీరు నిలువ ఉండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను పిలిపించి నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే సోక్ పిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బీసీ బాలికల వసతి గృహంలో



ఉన్న సౌకర్యాలు, స్టోర్ రూమ్, డార్మెటరీని తనిఖీ చేశారు. పాఠశాల ప్రారంభమైన వెంటనే విద్యార్థులు హాస్టల్ కు వస్తారని, అందువల్ల పెండింగ్ పనులను పూర్తి చేయాలని, అలాగే అన్ని ప్రభుత్వా హాస్టళ్లలో పాఠశాలల్లో, కలరింగ్ తో పాటు, సున్నం వేయించాలని, టాయిలెట్ బ్లాకులు, తాగునీటి వసతి ఉపయోగం లోకి తీసుకురావాలని సాంఘిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ శశికళను ఆదేశించారు. అలాగే జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల తనిఖీ సందర్భంగా పాఠశాల ఆవరణలో చేపట్టిన తాగునీటి ట్యాంకు నిర్మాణం మధ్యలో ఆగిపోగా జిల్లా కలెక్టర్ స్పందించి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ పిలిపించి తక్షణమే వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. డిగ్రీ కళాశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, టీఎస్ ఎం ఐ డి సి డిప్యూటీ ఇంజనీర్ శైలజ తదితరులు ఉన్నారు.

# పాఠశాలల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**- కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్**

**- జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్**

**హాలియా,జూన్9(ప్రజా జ్యోతి)**

పాఠశాలల పున: ప్రారంభం లోపే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లో చిన్న చిన్న మరమత్తు పనులను పూర్తిచేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిద్ధంగా ఉండాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన అనుముల మండల కేంద్రమైన హాలియాలో పలు పాఠశాలలు,హాస్టల్లు ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జరుగుతున్న పనులలో అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. హాస్పిటల్ ప్రారంభోత్సవానికి వైద్య పరికరాలు,సిబ్బంది నియామకంపై జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ మాతృతో చర్చించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు త్వరలో అందుబాటులోకి వచ్చేలా సాధ్యమైనంత వేగంగా ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయాలని ఆశించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాగునీటి ట్యాంక్ పనులు మధ్యలో ఆగిపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.మిషన్ భగీరథ ఇంజనీర్ అధికారులను క్షేత్రస్థాయిలోకి పిలిచి తక్షణమే వాటర్ ట్యాంక్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్మించ తలపెట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,నకిరేకంటి సైదులు మజాహర్ మొహినుద్దీన్, చిట్టిప్రోలు కరుణాసాగర్,ఎడవల్లి రంజిత్,పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

**కోదాడ టౌన్ జూన్ 09 (ప్రజాజ్యోతి):**

కోదాడ స్థానిక లాల్ బంగ్లాలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్ లుపాల్గొని మాట్లాడుతూ ఈనెల 21, 22 తేదీలలో కోదాడ లాల్ బంగ్లాలో అఖిల భారత రైతు కూలీ సంఘం సూర్యాపేట జిల్లా ద్వితీయ మహాసభలు నిర్వహించబోతుందని తెలియజేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర అఖిల భారత రైతు కూలీ సంఘానికి ఉందని అన్నారు. రైతాంగం పండించిన పంటకు సరైన మద్దతు ధర అందించాలని, దానికి చట్టబద్ధత కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాల రద్దు కోసం జరిగిన పోరాటంలో, రైతాంగానికి ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని, రైతు పండించిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, ధాన్యం కాంటాల్లో జరిగే మోసాలపై, గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేసి, రోజు కూలి రేటు పెంచాలని, సాగునీటి



కోసం, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న అనేక అంశాలపై ఉద్యమిస్తుందని అన్నారు. బూర్జువా పాలకవర్గ ప్రభుత్వాలు అవలంబించే ద్వంద నీతిని ఖండిస్తూ కర్షకుల పక్షాన కలిసి కొట్లాడుతుందని తెలియజేశారు. ఈ క్రమంలోనే గత మహాసభ నుండి నేటి వరకు జరిగిన ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకొనుటకు ఈ మహాసభలు నిర్వహించుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలు ప్రజాసామికవాదులు తోడ్పాటున అందించి మహాసభలను జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అలుగుబెల్లి వెంకన్న, పారెల్లి నాగయ్య, మేకల కనకారావు, దశరథ, దూద్య,వి నరసింహారావు, గండు నాగేష్, లక్ష్మయ్య, మద్దలవెంకన్న, వీరబాబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులపై ప్రభుత్వం దృష్టి సారించాలి

**మోత్కూరు, జూన్ 9 (ప్రజా జ్యోతి):**



నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు దామరోజు వీరాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులు మధ్య తరగతి కుటుంబాలకు తీరని ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలలో ఫీజులు, పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, రవాణా చార్జీలు, ఇతర విద్యా ఖర్చులు భరించలేక పోతున్నారని తెలిపారు. ఒకే కుటుంబంలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు చదువుతుంటే పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతుందని అన్నారు. పాఠశాలలు సూచించిన దుకాణాల్లోనే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాల్సి రావడంతో ఖర్చులు మరింత పెరుగుతున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారని తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలిసి బిఎన్ తిమ్మాపురం నష్ట పరిహారాలు విడుదల చేయాలని కోరిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి



భువనగిరి,జూన్ 9(ప్రజాజ్యోతి)భువనగిరికి పలు అభివృద్ధి కార్య క్రమాలకు,విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క ని,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి సమక్షంలో కలిసి బస్వాపూర్ రిజర్వా యర్లో పూర్తిగా,ముంపునకు గురవుతున్న బిఎన్ తిమ్మాపురం ఇండ్ల నష్ట పరిహారం విడుదల చేయాలని కోరి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా,ఉప ముఖ్య మంత్రి తో సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి విన్నవిస్తూ బస్వాపూర్,రిజర్వాయర్లో ముంపునకు గురవుతున్న మా బిఎన్ తిమ్మాపురం నష్టపరిహారం కోసం గత కొన్ని సంవత్సరాలుగా పోరాడుతు న్నామని,దయచేసి మా నష్టపరిహారాలన్ని విడుదల చేసి బిఎన్ తిమ్మాపురం గ్రామ,నిర్వాసితులను ఆదుకో వాలని కోరారు.మరియు నిర్వాసితులకు కేటాయించిన ఆర్ అండ్ ఆర్ కాలనిలో అన్నిరకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ సాధ్యమైనంత తొందరలో నష్టపరిహారాలు చెల్లిస్తామని మీ సమస్యలన్నీ పరిష్క రిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిన్నం శ్రీశైలం,మాజీ ఎంపిటిసి ఉడుత ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లు అన్నెపు రాములు,రావుల నందు పిన్నం లతరాజు మాజీ ఎంపిటిసి జిన్న మల్లేష్,మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, అన్నెపుగణేష్,మాజీ వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్,గ్రామస్థులునకిరేకంటి హరిబాబు,షబీర్ ఆంజనేయులు,సుధాకర్ రాము పాల్గొన్నారు..

# పాడి రైతుల రాస్తారోకో.. బకాయిల చెల్లింపుపై మదర్ డైరీ హామీ

### రూ.17 లక్షల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్

### కోదాడ--హుజూర్‌నగర్ రహదారిపై ఆందోళన

### రెండు వారాల్లో చెల్లిస్తామని డైరీ ప్రతినిధుల హామీ

**కోదాడ టౌన్, జూన్ 09 (ప్రజాజ్యోతి):**



పాడి రైతులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా బాలాజీనగర్‌లోని కోదాడ--హుజూర్‌నగర్ ప్రధాన రహదారిపై మంగళవారం పాడి రైతులు భారీ రాస్తారోకో నిర్వహించారు. మదర్ డైరీ పరిధిలో పనిచేస్తున్న ఏడు పాల సేకరణ సంఘాలకు సంబంధించిన సుమారు రూ.17 లక్షల బకాయిలు ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉండటంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, నెలల తరబడి తమకు రావాల్సిన పాల బిల్లులు చెల్లించకుండా మదర్ డైరీ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించడం అన్యాయమని విమర్శించారు. పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ యాజమాన్యం సమస్యను పట్టించుకోలేదని ఆరోపించారు.రాస్తారోకో కారణంగా కోదాడ--హుజూర్‌నగర్ రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. అనంతరం ఢిల్లీ నేషనల్ డైరీ సీఈఓ లింగారెడ్డి ఆందోళన చేస్తున్న రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న రూ.17 లక్షల బకాయిలను రెండు వారాల్లో పూర్తిగా చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే రైతులకు సంబంధించిన ఇతర ఆర్థిక అంశాలను కూడా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.దీంతో రైతులు తమ ఆందోళనను విరమించారు. అయితే బకాయిల చెల్లింపుతో పాటు పశువుల మేత, దాణా కొనుగోళ్ల కోసం ముందస్తు ఖర్చులను కూడా విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నిర్ణీత గడువులోగా అమలు చేయకపోతే మరింత తీవ్రస్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు పాల సేకరణ సంఘాల ప్రతినిధులు, పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సిగ్గు-శరం ఉన్న ఎస్సి ఎస్టీ కాంగ్రెస్ నాయకులు రాజీనామా చేయాలి

### భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీలలో ఎస్సి ఎస్టీ లకు ప్రాతినిధ్యం లేకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

### శక్తి మిషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్తాల శ్రీనివాస్

**భువనగిరి,జూన్ 9**

(ప్రజాజ్యోతి)భువనగిరి,నియోజకవ ర్గంలోని మండల మరియు పట్టణ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల, నియామకాల్లోఎస్సీ,ఎస్టీ వర్గాలకు కనీస ప్రాతినిధ్యం కూడా కల్పించకపోవడాన్ని శక్తి,మిషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్తాల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.భారత రాజ్యాంగం సామాజిక, ఆర్థిక, రాజకీయ,న్యాయాన్ని ప్రతి పౌరునికి అందించాలని నిర్దేశించింది. రాజ్యాంగ పీఠిక, ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు),ఆర్టికల్ 15 (వివక్ష నిషేధం)ఆర్టికల్ 16 (సమాన అవకాశాలు), ఆర్టికల్ 46 (ఎస్సీ,ఎస్టీ వర్గాల విద్యా, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణ) వంటి నిబంధనలు అణగారిన వర్గాల అభ్యున్నతికి మార్గ దర్శకాలు.రాజకీయ పార్టీలు కూడా ఈ రాజ్యాంగ స్ఫూర్తిని అనుసరించాల్సిన బాధ్యత కలిగి ఉన్నాయి.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు సామాజిక న్యాయం, దళిత-గిరిజన సంక్షేమం, సమాన అవకాశాల గురించి మాట్లాడుతున్నప్పటికీ, భువనగిరి నియోజకవర్గంలో జరిగిన తాజా నియామకాలు మాత్రం ఆ మాటలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి.ఎస్సీ ఎస్టీ వర్గాల ఓట్లతో,శ్రమతో అంకితభావంతో అధికా రంలోకి వచ్చిన పార్టీ,అదే వర్గాల,నాయకత్వాన్ని విస్మరించడం రాజకీయ ద్రోహంతో సమానం.రాజకీయ ప్రాతినిధ్యం అనేది కేవలం ఒక పదవి కాదు. అది ఒక సామాజిక వర్గం గౌరవానికి, స్వాభిమానానికి, నిర్ణయాధికారంలో భాగస్వామ్యానికి ప్రతీక. ప్రాతినిధ్యం లేకుండా ప్రజాస్వామ్యం పరిపూర్ణం కాదు.నాయకత్వ స్థానాల్లో అన్ని వర్గాలకు భాగస్వామ్యం ఉండాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆకాంక్షించారు.కానీ నేడు అదే వర్గాలకు చెందిన నాయకులను పక్కన పెట్టడం బాధాకరం.తెలంగాణ రాష్ట్రంలో దళితులు,గిరిజనులు గణనీయమైన జనాభా కలిగి ఉన్నప్పటికీ,పార్టీ నిర్మాణాల్లో వారికి సరైన స్థానం కల్పించకపోవడం సామాజిక అసమానతలను కొనసాగించే చర్యగా భావించాల్సి వస్తుంది.ముఖ్యంగా భువనగిరి



నియోజకవర్గంలో జరిగిన,నియామకాల్లో ఒక్క ఎస్సీ లేదా ఎస్టీ నాయకుడికి కూడా అవకాశం ఇవ్వక పోవడం కాంగ్రెస్ పార్టీ అసలు వైఖరిని బయటపెడుతోంది.అందువల్ల స్వాభిమానమున్న ఎస్సీ,ఎస్టీ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు ఈ వివక్షపై బహిరంగంగా స్పందించాలని,పార్టీ అధిష్టానంనుండి సమాధానం కోరాలని,తక్షణమే సముచిత ప్రాతినిధ్యం కల్పించకపోతే తమ,పదవులకు మరియు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని శక్తి మిషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్తాల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.అలాగే భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీల నియామ కాలను పునః సమీక్షించి, జనాభా నిష్పత్తి మరియు సామాజిక న్యాయ సూత్రాల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రీ ప్రైమరీ స్కూళ్లను అంగన్వాడీలకే అప్పగించాలి




**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 09, (ప్రజాజ్యోతి) : ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ పూలను అంగన్వాడీలకే అప్పగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు నిత్యం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ పని చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది అంగన్వాడీ టీచర్లు ఆయాలు పనిచేస్తున్నారని వివరించారు. గత 50 సంవత్సరాల నుండి పేద ప్రజల కోసం అంగన్వాడి టీచర్లు పనిచేస్తున్నారని ప్రభుత్వం పెట్టదలచిన ప్రీ ప్రైమరీ పాఠశాలలను అంగన్వాడీలకే అప్పగించాలని డిమాండ్ ఒడ్ చేశారు. వీర్యం చేయడానికి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఈ వ్యవస్థను ప్రవేశపెడుతున్నదని విమర్శించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా పెట్టదలచిన ప్రీ ప్రైమరీ స్కూల్లో వ్యవస్థను ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయం సిబ్బందికి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అరుణ, సరోజ, మంజుల, నిరూప, వసంత ,సుజాత, బత్తుల అరుణ, సంగీత, స్వాతి, సోమ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్ట్

**భువనగిరి,జూన్ 9**

(ప్రజాజ్యోతి)ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ఈరోజు భువనగిరి పట్టణం లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ల హామీలను నెరవేర్చ నందుకు,బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వం,ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిలదీస్తారని భయంతో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ ఖాజా అజీమోద్దిన్,పట్టణ మైనార్టీ అధ్యక్షులు కాజం పట్టణ యువజన విభాగం అధ్యక్షులు పెంట



నితీష్, నాయకులు నిలుగొండ శివ, గుజ్జ పవన్,సైదులు తదిత రులను అక్రమంగా అరెస్టు చేసి భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రజలకు అమలు చేయాల్సిన 6గ్యారంటీ లను పక్కన పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని రాబోయేది కెసిఆర్ ప్రభుత్వం అని అన్నారు.

# రాంగ్ రూటు... అతివేగం ముగ్గురు ప్రాణాలు తీసింది...!

## రెండు బైకులు ఎదురుదురుగా ఢీకొని...ముగ్గురు మృతి

దామరచర్ల, జూన్ 09,( ప్రజాజ్యోతి ):

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి శివారులో మంగళవారం అద్దంకి - నార్కట్ పల్లి ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు మండలంలోని వాడపల్లి ( గాంధీనగర్ ) గ్రామానికి చెందిన బత్తుల ధనంజయరావు (44), ఉప్పతల నరసింహారావు (40), ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం నారాయణపురం చెందిన డెక్క వెంకటేశ్వర్లు (25)లు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటన జరిగింది. బత్తుల ధనుంజయ రావు, ఉప్పతల నరసింహా లు లోడింగ్ కార్మికులుగా సిమెంట్ ఫ్యాక్టరీలలో పనిచేస్తుంటారు. స్థానిక ఇండియా సిమెంట్ కర్మాగారంలో లోడింగ్ పని లేకపోవడంతో, జాన్ పహాడ్ వద్దగల డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ కి లోడింగ్ పనికోసం ఒకే బైక్ పై వెళుతుండగా, లారీ యార్డ్ వద్ద ఇండియన్ పెట్రోల్ బంక్ దాటిన తర్వాత డెక్క వెంకటేశ్వర్లు తన బైక్ పై రాంగ్ రూట్ లో అతివేగంగా వస్తూ ఎదురుగా వస్తున్న వారి బైకును బలంగా ఢీకొట్టడంతో ఎగిరి కింద పడి రోడ్డును బలంగా తాకడంతో తల పగిలి తీవ్ర గాయాలతో ధనుంజయరావు అక్కడికక్కడే మృతి



చెందగా, గమనించిన స్థానికులు వాడపల్లి పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్ర గాయాల పాలైన నరసింహారావు, వెంకటేశ్వర్లను మిర్యాలగూడ ఆస్పత్రులకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వెంకటేశ్వర్లు, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా నరసింహారావు లు మృతిచెందినట్లు సమాచారం. మృతులలో ధనుంజయకు భార్య సైదమ్మ, కుమారుడు పూర్ణచందర్, కుమార్తె నాగలక్ష్మి లు ఉన్నారు. నరసింహారావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు అవివాహితుడు కాగా ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు చనిపోవడంతో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు, బంధువుల రోధనలు మిన్నంటాయి. కాగా వాడపల్లిలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# కార్మిక సమస్యలు పరిష్కరించాలి

- కొయ్యలగూడెంలో భవన నిర్మాణ కార్మికుల నిరవధిక సమ్మె
- కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని బొడ్డు పరమేష్ డిమాండ్
- రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా, రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి

**చౌటుప్పల్, జూన్ 9 ( ప్రజా జ్యోతి )**

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కొయ్యలగూడెం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బొడ్డు పరమేష్ కోరారు.

కొయ్యలగూడెంలో సంఘం ఆధ్వర్యంలో 5వ రోజు కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో సోమవారం ఆయన మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, నిర్మాణ వ్యయాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గిట్టుబాటు ధరల అంశంపై యజమానులు, గుత్తేదారులు, కార్మిక సంఘాలతో చర్చలు జరిపి పరిష్కారం చూపాలన్నారు.

55 ఏళ్లు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి నెలకు రూ.6 వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు.

విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.20 లక్షలు, అంగవైకల్యం పొందిన వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. సంక్షేమ బోర్డు కార్డు కలిగిన కార్మికుడు సహజ మరణం చెందినా కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని సూచించారు.

కార్మికులందరికీ ఈఎస్ఐ సదుపాయం కల్పించడంతో పాటు గడువు ముగిసిన సంక్షేమ బోర్డు కార్డులను పునరుద్ధరించాలని కోరారు. కార్మిక కుటుంబాల్లో కుమార్తెల వివాహాలకు రూ.లక్ష, మహిళా కార్మికుల ప్రసూతి సమయంలో రూ.60 వేల సాయం అందించాలని అన్నారు. సంక్షేమ బోర్డును ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలని, పని గంటలను ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిర్మాణ పనులకు వెళ్లకుండా సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకరయ్యతో పాటు మానుపాటి వెంకటేష్, కుంటి గాలయ్య, పోలేపల్లి కృష్ణ, ఎర్రగుంట సర్వయ్య, బొమ్మ



సాలయ్య, ఉదరి వెంకటయ్య, బొమ్మ లక్ష్మయ్య, ఆల్మసిపేట నరసింహ, ఎర్ర నరసింహ, ఎర్ర బాలయ్య, ఎర్రగుంట స్వామి, సిలువేరు కృష్ణ, బొల్లాల లక్ష్మణ్, బండారి శ్రీను, బొడ్డు చింటూ, నల్లంకి రమేష్, కుంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎరువులు మందులు విత్తనాలు ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా వ్యవసాయ అధికారి వలోజు వినోద్ కుమార్ డీలర్లతో ప్రత్యేక సమావేశం

**మిర్యాలగూడ,జూన్ 09,( ప్రజాజ్యోతి ):**







ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు నిర్ధారించిన ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి వలోజు వినోద్ కుమార్ హెచ్చరించారు . మిర్యాలగూడ ఎడిఎ కొనిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం స్థానిక రైతు వేదికలో మిర్యాలగూడ డివిజన్ ఇన్పుట్ డీలర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సు లేకుండా వ్యాపారం ప్రారంభించరాదన్నారు. రెన్యూవల్ చేయించు కొనుటకు 30 రోజుల ముందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. లైసెన్సులు దుకాణంలో కనిపించేటట్లు ప్రదర్శించాలన్నారు . దుకాణం పేరు, డోర్ నెంబరు తప్పనిసరిగా పెయింట్ చేయించాలన్నారు . వ్యాపార సంస్థ పేరు కనబడేటట్లుప్రదర్శించాలని, పెయింటుతో వ్రాయించాలన్నారు. నిల్వ పట్టిక, ధరల పట్టిక తప్పనిసరిగా కొనుగోలు దారులకు కనడేలా ప్రదర్శించాలాన్నారు. ప్రతి రోజు నిల్వ పట్టిక తప్పనిసరిగా అప్డేట్ చేయాలన్నారు. ఫర్టిలైజర్, పేస్టీసైడ్, సీడ్ యాక్ట్ గురించి వివరించారు.సమావేశంలో మిర్యాలగూడ, వేములపల్లి, అడవిదేవులపల్లి, దామెరచర్ల, మాడ్గులపల్లి మండల వ్యవసాయ అధికారులు యం. ఋష్యేంద్రమణి , జి.సరిత, శివరాం, కిషోర్, బాలకృష్ణ , ఎఇఓలు రమేష్, నాగయ్య, శ్రీకాంత్, వెంకటరెడ్డి, ఫర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జవహర్ బాబు, శ్రీధర్ రెడ్డి, రామ్ రెడ్డి,అశోక్ రెడ్డి తదితరులున్నారు.

# ప్రభుత్వం పెంచిన మార్కెట్ విలువలను తగ్గించాలి

**హుజూర్ నగర్ నియోజకవర్గ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్**

**హుజూర్ నగర్, జూన్ 9 (ప్రజా జ్యోతి)**





ప్రభుత్వం పెంచిన మార్కెట్ విలువలను తగ్గించాలని హుజూర్ నగర్ నియోజకవర్గ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు,ప్రధాన కార్యదర్శి వట్టికూటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్డిఓ, మున్సిపల్, తహసిల్దార్ కార్యాలయ అధికారులకు ప్రభుత్వం పెంచిన మార్కెట్ విలువలను సవరించాలని వినతి పత్రం అందజేసి మాట్లాడారు... హుజూర్ నగర్ డివిజన్ లో వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలపై మార్కెట్ విలువలు గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం వందకు వందశాతం పెంచి ప్రజలపై అధిక భారాన్ని మోపిందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం కుదిలైన సమయంలో ప్రభుత్వం అత్యధిక రేట్లు పెంచడం తగదని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 144 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో పక్కాభవనాలు కోసం మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రియల్ ఎస్టేట్ ఏజెంట్లను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని పెంచిన మార్కెట్ విలువలను సవరించి రియల్ ఎస్టేట్ ఏజెంట్లను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సురేందర్,శెట్టి శ్రీనివాస్,కృష్ణ, సత్యనారాయణ,ముక్కంటి సైదులు,నరసింహారావు,రవి, శ్రీనివాసరెడ్డి,తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలి

**ఆలేరు జూన్ 9 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం కోసం తన జీవితాలను త్యాగం చేసిన తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి 250 గజాల ప్లాటును మంజూరు చేయాలని అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుల పెన్షన్ ఇవ్వాలని ఉద్యమకారుడు మోరీగాడి అశోక్ తన బాధను వెల్లుబుచ్చుకున్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షరాజీపేట గ్రామంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటానని చెప్పిన మాట ఎటు పోయింది అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కోసం రాస్తారోకలు అనేకం చేశామన్నారు మాపై కేసులు కూడా పెట్టడంతో జైలు జీవితానికి అంకితమ ఏమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు కావస్తున్న తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేసే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలన్నారు



# తుంగతుర్తి ప్రభుత్వ విద్యా ప్రతిభకు పట్టం కట్టిన ఎమ్మెల్యే

## పదో తరగతి, ఐఐటి లో మెరిసిన విద్యార్థులకు మెమొంటోలు, శాలువాలతో సన్మానం

## ప్రభుత్వ బడుల నుంచి ఐఐటీ వరకు... విద్యార్థుల విజయ గాథకు అభినందనల జల్లు

## 301 మంది ప్రతిభావంతులను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే సామెల్

**తుంగతుర్తి,జూన్ 9,(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టపడి చదివి సాధించిన ప్రతిభ అద్భుతమని, వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎస్వీఆర్ కన్వెన్షన్ హాల్ లో, తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2026 ఎస్ఎస్సి (రాజ) ఫలితాల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థుల "అభినందన సభ - ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం" మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రతిభ చాటిన 293 మంది విద్యార్థులతో పాటు ఐఐటి లో సీటు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులకు అవార్డులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కార్పొరేట్ స్కూళ్లకు ఏమాత్రం తీసిపోకుండా సర్కారు బడుల విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చారని కొనియాడారు. కంటికి రెప్పలా కాపాడి చదివించిన తల్లిదండ్రులను, రాత్రింబవళ్లు శ్రమించి ఉత్తమ ఫలితాలు సాధించేలా చేసిన ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.

నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి తరలివచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కన్వెన్షన్ హాల్





కిక్కిరిసిపోయింది. అవార్డులు అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం, తల్లిదండ్రుల కళ్లలో గర్వం కనిపించాయి. ఈ సభలో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ

జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, నూతనకల్ సింగిల్విండో చైర్మన్ నాగం జయసుధ,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మీ లాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, అశోక్ రెడ్డి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, స్థానిక కౌన్సిలర్లు బత్తుల శ్రీను, తిరుమణి యాదగిరి, కేసిడి కవిత, కన్నెబోయిన మల్లయ్య, తాటిపాముల సర్పంచ్ బోయిని కిషన్, వెలిశాల సర్పంచ్ కుంభం మంజుల సతీష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,నాయిని కృష్ణ, కిష్ట నాయక్, సుధాకర్, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు,సంఘాల నాయకులు మరియు నియోజకవర్గ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో 11న అడ్మిషన్లు

### - కళాశాల ప్రిన్సిపల్ డా. కె. శ్రీలత

**భూదాన్ పోచంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి):**

మండలంలోని దేశముఖిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 11న నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డా. కె. శ్రీలత తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినులు నేరుగా అడ్మిషన్ ఎంపిక ప్రక్రియకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు ఉదయం 6 గంటలలోపు కళాశాలకు చేరుకోవాలని సూచించారు.



అడ్మిషన్ల ఎంపికలో భాగంగా ఫిజికల్ టెస్ట్, మెడికల్ టెస్ట్, వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులై ఉండటంతో పాటు కనీసం 152 సెంటీమీటర్ల ఎత్తు కలిగి ఉండాలి. కంటి దోషాలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉండరాదని పేర్కొన్నారు. శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యార్థినులు ట్రాక్ ప్యాంటు, టీ-షర్ట్, షూస్ ధరించి రావాలని, అలాగే అన్ని విద్యార్హత సర్టిఫికెట్లను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని ప్రిన్సిపల్ సూచించారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్,గ్యాస్ మరియు ఎరువుల ధరలను తగ్గించాలి

**ఆలేరు జూన్ 9 ప్రజా జ్యోతి**

పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల ధరలు తగ్గించాలి అని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పార్టీ కార్యాలయం లో మండల పార్టీ సమావేశం ఏర్పాటు చేయనైనది, ఈ సమావేశం లో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్,ఎరువుల ధరలను అడ్డగోలు గా పెంచి ప్రజల నెత్తిన విపరీతమైన భారాన్ని మోపుతోంది, పెట్రోల్ , డీజిల్ ధరలు పెంచడం వలన ప్రజలు వినియోగించే అనేక నిత్యావసర సరుకులు,వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి,గ్యాస్ ధరలు పెంచడం వలన వినియోగదారులు,ప్రజలపై వాటి ప్రభావ తీవ్రత అధికంగా చూపుతుంది. ఒకవైపు ధరలు పెంచుతూ సామాన్యుడి నడ్డి విరుస్తూ,మరో వైపు ఎరువుల ధరలను పెంచుతూ రైతాంగాన్ని దెబ్బతీస్తున్న టువంటి కేంద్ర ప్రభుత్వం విధానాలు నశించాలని ,వెంటనే పెంచిన ఎరువుల, పెట్రోల్,గ్యాస్ ధరలు తగ్గించాలని ,అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలైన అర్హులైన వారికి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ లు జూన్ 2 వ తేదీన ఇస్తానని ఇంత వరకు ఇవ్వకపోవడం చాలా అన్యాయమని, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని, గత మూడు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు ఇవ్వకపోవడం వలన అర్హులైన పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని , వెంటనే పెన్షన్ లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, పిక్క గణేష్, శంకర్ రావణ్, మండల కమిటీ సభ్యులు సంగీ రాజు, మిట్ట శంకరయ్య, అందె అంజయ్య, చౌడబోయిన యాదగిరి పాల్గొన్నారు.



# ఆలేరు ఆర్ఓబి బ్రిడ్జిపై ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వ అధికారులు



**ఆలేరు జూన్ 9 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి పై ప్రమాదాలు జరిగి ఈ మధ్యకాలంలో ప్రాణాలు కోల్పోయిన ఎర్ర ఉదయ్ సుంకరి శ్రీనాథ్ లకు బ్రిడ్జిపై ప్రమాద స్థలిలో నివాళులు అర్పించి అధికారుల నిర్లక్ష్యాన్ని నియసిస్తూ నిరసన తెలియజేశారు .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఎ ఇక్బాల్ మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పై ఇప్పటివరకు అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రజలు వికలాంగులుగా మారారని అనేక మంది ప్రాణాలు కోల్పోయారని కానీ ఇప్పటివరకు ఆర్ అండ్ బి అధికారులు కానీ మున్సిపల్ అధికారులు కానీ స్పందించలేదని ప్రజల ప్రాణాలంటే ప్రభుత్వ అధికారులకు నిక్కలేనితనం అయిపోయిందని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు రోడ్డు మీద పడుతున్న మాకెందుకు అనే చందంగా అధికారులు తీరు ఉందని దీనినీ సిపిఎం పార్టీ ఖండిస్తుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పై ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా మంతపురి రోడ్డు నుండి బ్రిడ్జి ఎక్కుతున్న సమయంలో బ్రిడ్జ్ ఇరువైపుల ప్రహరీ గోడ దగ్గరగా ఉందని ప్రహరీ గోడ ఎత్తు గా ఉండడం వలన బ్రిడ్జిపై నుండి వస్తున్నటువంటి ద్విచక్ర వాహనాలు కార్లు మెయిన్ రెడ్ పై నుంచి వస్తున్న వాహనాలకు కనిపించకుండా ఉంటున్నాయని దీనివల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు .మంతపులి రోడ్డు నుండి బ్రిడ్జి ఎక్కే ప్రహరీ గోడ వైపున కబ్జాలు జరుగుతున్నాయని కబ్జాలను తొలగించి ప్రహరీ గోడల ఎత్తును ఎ సంగతి స్పష్టంగా కనిపించే విధంగా చూడాలని అన్నారు

# పాడి గేదెల రుణాల చెక్కుల పంపిణీ




**ఆలేరు జూన్ 9 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పిఎసిఎస్ ఆలేరు ద్వారా దీర్ఘకాలిక అప్పులు పాడి గేదెల రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం పిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూ కంటి స్వామి 3,50,000, జూకంటి కొమురయ్య 4,50,000, కర్రే శ్రీలత మూడు లక్షల 25000, పుట్ట నాగలక్ష్మి మూడు లక్షల 75000, శ్రీపతి రంజిత్ కుమార్ 450000, గవ్వల గణేష్ నాలుగు లక్షలు, లక్కాకుల సంతోష్ 300000 ఏడుగురు సభ్యులకు 26,50,000 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా బెదిరిపోయిన యశ్వంత్ కు ఇన్సూరెన్స్ క్లెయిమ్ 67,575 చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వెంకటరెడ్డి, రైతులు వీరస్వామి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం తప్పింది మేక పిల్ల బతికింది

**ఆలేరు జూన్ 9 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన అంగడి రాములు మేకపిల్ల ప్రమాదం తప్పి బావిలో పడగ దాన్ని తీయడానికి కాపరి రాములు నడుముకు తాడు కట్టుకుని బావిలో దిగి మేకపిల్లను తీస్తున్న క్రమంలో మధ్యలోకి రాగానే తాడు జారి పడటంతో మధ్యలో ప్రమాదంలో ఇరుక్కున్నాడు. వెంటనే రాములు స్థానికులకు సమాచారం తెలపడంతో స్థానికులు



అగ్నిమాపక అధికారి భీముడికి ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పగా వెంటనే రామ్ములను నిచ్చెను సహాయంతో సంబంధిత అధికారులు బావిలోకి దిగి రాములు ను రక్షించారు . అదేవిధంగా మేక పిల్ల కూడా ప్రాణాలతో బయటపడింది.



# ఎమ్మార్పీఎస్ సాధించిన ఫలాలు ఎస్సీలకు వివరించాలి

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 09, (ప్రజాజ్యోతి) : ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా సాధించిన ఫలితాలను గ్రామాలలో ఎస్సీ వర్గాల ప్రజలకు వివరించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ పిలుపునిచ్చారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల కోసమే ఎమ్మార్పీఎస్ ఉద్యమాలను నిర్వహిస్తున్నదని దుబ్బా రామకృష్ణ స్పష్టం చేశారు. మండల కేంద్రం మంగళవారం ఎమ్మార్పీఎస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమాల ఫలితాలు వస్తున్నాయని వాటిని ఎస్సీలకు ఎస్సీ ఉప కులాలకు వివరించడానికి ఎమ్మార్పీఎస్ నాయకులు అంతా గ్రామాలకు తరలి వెళ్లాలని సూచించారు. తెలుగు రాష్ట్రాలలో ఎమ్మార్పీఎస్ నిర్వహించిన ఉద్యమం భారత దేశ చరిత్రలోనే అతిపెద్ద సామాజిక ఉద్యమం అని తెలిపారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల క్రితం ఎమ్మార్పీఎస్ ను ఏర్పాటు చేసి చేసి వెనుకబడిన సామాజిక వర్గాల కోసం కూడా ఎన్నో ఉద్యమాలను నిర్వహించారని తెలిపారు. ఒక్క మాదిగ జాతి కోసమే కాకుండా వితం తువులు, వికలాంగు లు ఇతర వర్గాల కోసం సైతం గొప్ప ఉద్యమాలను చేసి వారికి న్యాయం జరిగే విధంగా పోరాటం చేశాడన్నారు. అందుకే ఎమ్మార్పీఎస్ నాయకులు అంతా గ్రామాలకు తరలి వెళ్లి ఎస్సీ వర్గాలకు ఎమ్మార్పీఎస్ సాధించిన విజయాలను వివరించాలన్నారు.



కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, అడ్వకేటు కట్టెల లింగస్వామి, మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు కలకొండ సంజీవ, ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్, సీనియర్ నాయకులు వలిగొండ యాదయ్య, ఆర్బి రాములు, కట్టెల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంస్థాన్ నారాయణపురం మండల కన్వీనర్ గా పంది రాకేష్, కో కన్వీనర్ గా చెరుకుపల్లి హరికాంతులను దుబ్బ రామకృష్ణ నియమించారు.

# నక్ష సర్వే వేగవంతంగా జులై నాటికి పూర్తి చేయాలి

## - ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ ఏడి దేవరాజ్



మిర్యాలగూడ,జూన్ 09,( ప్రజాజ్యోతి ): పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మిర్యాలగూడ మున్సిపాలిటీలో నక్షా సర్వే వేగవంతం చేయాలని, జులై నాటికి పూర్తి చేయాలని ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ నల్లగొండ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ పి.దేవరాజ్ కోరారు. మంగళవారం మునిసిపల్ మీటింగ్ హాలులో మునిసిపల్, రెవిన్యూ, ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నక్షా సర్వే 10 మున్సిపాలిటీలను పైలట్ ప్రాజెక్టుగాతీసుకున్నారని, అందులో మిర్యాలగూడ మున్సిపాలిటీ ఒకటన్నారు. ఇందులో భాగంగా ఇళ్లు,భవనాలు, ఖాళీ స్థలాల మ్యాపింగ్ కోసం 32 వార్డులను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయి పరిశీలన కోసం 356 బ్లాకులు, 43వ్యవసాయ బ్లాకులు, 313 భవనాల బ్లాకులుగా విభజించి సర్వే పనులు పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు.మున్సిపాలిటీలో 25,000 ఆస్తులను గుర్తించి, నిరంతర శ్రమతో 9,375 ఆస్తుల డిజిటల్ సర్వే చేసి 37 శాతం ప్రగతి సాధించా మన్నారు.సర్వేనిర్వహణకు 5 టీంలు, మ్యాపింగ్ ప్రక్రియనుపరిశీలించేందుకు 14ప్రత్యేక టాస్క్ ఫోర్స్ రంగంలో ఉన్నా యన్నారు. నక్షా సర్వే సమర్ధవంతంగా నిర్వహించాలని మునిసిపల్ కమీషనర్ నర్రా శ్రీజారెడ్డి అన్నారు. రెవిన్యూ సిబ్బంది సంపూర్ణ సహకారం అందిస్తారని తహసీల్దార్ పి. శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల సిబ్బంది ఉన్నారు.



# ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ అరికట్టాలి...!

## ఎంఈఓ కి వినతి చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు



**మిర్యాలగూడ,జూన్ 09,( ప్రజాజ్యోతి ):**

ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి అరికట్టాలని కోరుతూ మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మిర్యాలగూడ మండల సమితి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి డి. ధర్మనాయక్ కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా యశ్వంత్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) రాష్ట్ర పిలుపుమేరకు ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని పుస్తకాలు, యూనిఫాంల పేరుతో అదనపు వసూళ్లు చేస్తున్నారని ఇలా పాల్పడే స్కూల్ల యజమాన్యంపై తగిన చర్యలుతీసుకోవాలన్నారు. ప్రస్తుత 2026 -27 విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నందున మిర్యాలగూడ మండల, పట్టణ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల యజమానులు ఇష్టానుసారంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూళ్ళకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు పాఠశాలలోనే అమ్ముతూ వ్యాపారం చేస్తున్నారన్నారు. పేద విద్యార్థులు తల్లిదండ్రులు పిల్లలకు మంచి విద్యాభ్యాసాలు అందించాలని కష్టనష్టాలకు ఓర్చి ప్రైవేటు స్కూలు యాజమాన్యం చెప్పిన విధంగా ఫీజులు కడుతూ ముందుకుపోతున్నారు. ప్రైవేటు స్కూలు యాజమాన్యాలకు ఒక సర్కులర్ పాస్ చేసి స్కూల్ ఫీజులు ఎంత వసూలు చేస్తున్నారు స్కూల్ బోర్డుపై పెట్టే విధంగా చూడాలన్నారు. ఒకవేళ అధిక ఫీజులు వసూలు చేసిన ప్రైవేటు స్కూల్ యాజమాన్యంపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలోఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆంగోత్ అనిల్ సీలి వినయ్ పేరుపాక సంతోష్ ఎండి.రఫీ, సిహెచ్ కిరణ్, ఏండి.అబ్దుల్ ఏఐవైఎఫ్ నాయకులు బసక పరమేష్ పాల్గొన్నారు

# ప్రకృతి విపత్తుతో నిరాశ్రయులైన నాగమల్లు కుటుంబం... ఆదుకోవాలని వేడుకోలు



**తుంగతుర్తి, జూన్ 9(ప్రజా జ్యోతి):**

నియోజకవర్గ కేంద్రంలోని తడకమళ్ల నాగమల్లు ఇల్లు మంగళవారం మధ్యాహ్నం వీచిన గాలి దుమారం తీవ్ర నష్టం కలిగించింది. బలమైన ఈదురుగాలుల కారణంగా ఇంటి పైకప్పు పూర్తిగా కూలిపోవడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. పైకప్పు కూలిపోవడంతో ఇంట్లో నిల్వ ఉంచిన బియ్యం, వడ్లు తదితర ధాన్యాలు వర్షపు నీటికి తడిసి పాడయ్యాయి. దీంతో బాధిత కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. అదృష్టవశాత్తూ ఘటన సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ సందర్భంగా బాధితుడు తడకమళ్ల నాగమల్లు మాట్లాడుతూ...గాలి దుమారం కారణంగా తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి తక్షణ ఆర్థిక సహాయం అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తరఫున తగిన పరిహారం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

# 33వ వార్డులో మౌలిక వసతుల కల్పనకు ఉప ముఖ్యమంత్రికి వినతి అందజేసిన కౌన్సిలర్ నగేష్



**భువనగిరి, జూన్ 9(ప్రజాజ్యోతి)**

భువనగిరిలో,నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ ఎస్ఈ,కార్యాలయం ప్రారంభోత్సవ,కార్యక్రమానికి ముఖ్య,అతిథిగా విచ్చేసిన తెలంగాణ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను స్టానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో కలిసి వినతి పత్రం అందజేసిన 33,వ వార్డు బి ఆర్ ఎస్,పార్టీ కౌన్సిలర్ నాకోటి నగేష్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి,మున్సిపాలిటీ 33వ,వార్డు ప్రజల తరపున వారిని,మర్యాదపూర్వకంగా కలిసి,వార్డులోని తాగునీరు రోడ్లు,డ్రైనేజీ మరియు కమ్యూనిటీ హాల్ నిధుల మంజూరుకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశానని అన్నారు.ఉప ముఖ్యమంత్రి వినతి ని స్వీకరించి,33వ వార్డు,అభివృద్ధికి కావాల్సిన అన్ని నిధులు,విడుదల కొరకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**హాలియా,జూన్9(ప్రజా జ్యోతి)**

సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ వేదికగా జరుగుతున్న మహిళా శక్తి సభ కు హాలియా మున్సిపాలిటీ నుంచి మహాసభకు బయలుదేరి వెళుతున్న మహిళల బస్సు కు మంగళవారం హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జెండా ఊపగా బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు.మహిళలను అభివృద్ధి పరిచేందుకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా క్రాంతి హోటల్లు,పెట్రోల్ బంకులు,ఉచిత బస్సు సేవలు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,మజహార్ మొయినుద్దీన్ చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్ కో ఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి,మహమ్మద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.




# సాయిబాబా గుడి వద్ద యూటర్న్ ఏర్పాటు చేయాలంటూ కమిషనర్ కు వినతి

**మిర్యాలగూడ, జూన్ 09,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట సాయిబాబా గుడి, ఎల్ఐసి ఆఫీస్ వద్ద యు టర్న్ సదుపాయము కల్పించాలని కోరుతూ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమీషనర్ నర్రా శ్రీజా రెడ్డి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న యూటర్న్ మూసివేసి డివైడర్లు ఏర్పాటు చేయడంతో ప్రజలకు భక్తులకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమం లో 21 వార్డు కౌన్సిలర్ వెలుగు ఇందిరా నాగరాజు, బీజేపీ రాష్ట్ర దార్మిక సెల్ కో కన్వీనర్ చిలుకూరి శ్యామ్,పులి రామచంద్రు,మేకల రవి,అంకసాని శ్రీను,పులి శ్రీనివాస్, మేకల నందు, హరీష్ లు పాల్గొన్నారు.




# గంజాయి పార్టీపై పోలీసుల దాడి.. ఆయుర్వేద వైద్యుడి అరెస్ట్

**హైదరాబాద్, మనవేదిక ప్రతినిధి**

నగరంలోని పాతబస్తీ చంద్రాయణగుట్ట బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి పార్టీపై పోలీసులు దాడులు చేశారు. క్రిస్టల్ టౌన్‌షిప్‌లోని ఓ ఇంటిలో గంజాయి పార్టీ జరుగుతున్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించి... ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి సుమారు 220 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఊటీ, కొడైకెనాల్ ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చినట్లు విచారణలో వెల్లడైంది. ఈ దాడుల్లో ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు అతౌల్లాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# అప్పుల భారం మధ్యే సంక్షేమ పాలన: భట్టి విక్రమార్క

**భువనగిరి, జూన్ 9(ప్రజాజ్యోతి న్యూస్):**

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టినా, ప్రజా ప్రభుత్వం వెనకడుగు వేయకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భువనగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంపై ఉన్న అప్పులకు ఏటా రూ.76 వేల కోట్ల అసలు, వడ్డీలు చెల్లిస్తూనే 'ఇందిరమ్మ రాజ్యం' లక్ష్యంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

గత ప్రభుత్వం డిస్కంలకు నిధులు ఇవ్వకుండా అప్పులపాలు చేసిందని విమర్శించిన ఆయన, ప్రస్తుతం రాష్ట్రంలోని 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు ఉచిత విద్యుత్ సరఫరా కోసం అయ్యే రూ.14 వేల కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 18,546 మెగావాట్ల రికార్డు స్థాయి విద్యుత్ డిమాండ్ నమోదైనా, కనురెప్ప పాటు కూడా కరెంట్ అంతరాయం లేకుండా సరఫరా చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

ప్రజలపై అదనపు పన్నుల భారం వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, వడ్డీ లేని రుణాల కింద ఇప్పటికే రూ.67 వేల కోట్ల రుణాలు అందించామని, ఐదేళ్లలో ఈ మొత్తాన్ని రూ.1.25 లక్షల కోట్లకు పెంచనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని కోటి 6 లక్షల పేద కుటుంబాలకు సన్నబియ్యం ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.

టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి 76 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్రమంగా విడుదల చేస్తున్నామని చెప్పారు. దళారీల ప్రమేయం లేకుండా విద్యార్థుల ఖాతాల్లోకే నిధులు జమ చేసే విధానాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు లేని పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని, తొలి విడతలో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి






అదనంగా మరో 2,000 ఇళ్లను కేటాయించనున్నట్లు వెల్లడించారు.

త్వరలో రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించే 'ఇందిరమ్మ కుటుంబ భీమా' పథకాన్ని ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు నమ్మవద్దని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలే ప్రభుత్వానికి ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు.

అనంతరం భువనగిరిలో విద్యుత్ శాఖకు చెందిన రూ.11 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకర్తల నియామకానికి నోటిఫికేషన్

చింతలపాలెం, జూన్ 9 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర ఆంజనేయస్వామి దేవస్థానానికి ధర్మకర్తల మండలి నియామకానికి దేవాదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సందర్భంగా హైదరాబాద్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ పేరున వెలువడిన ప్రకటనలో ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు జూన్ 9 నుంచి 20 రోజులలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు, నిర్ణీత దరఖాస్తు పత్రాలను నల్లగొండలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయం లో ఇవ్వాలని ఇన్చార్జి ఈఓ. ఎం.పీ. లక్ష్మణ్‌రావు ఒక ప్రకటన లో తెలిపారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలి

**జిల్లా తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 09(ప్రజాజ్యోతి):ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రాథమిక,ఉన్నత పాఠశాలల విద్యార్థుల్లో ఆంగ్ల నైపుణ్యాలు పెంపొందించడానికి ఉపాధ్యాయులు చేయాల్సినటువంటి కార్యక్రమాల గురించి మంగళవారం ఇంగ్లీషు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.ఆంగ్ల ఉపాధ్యాయుల యొక్క సూచనలను పరిగణలోకి తీసుకొని జిల్లా కలెక్టర్ విద్యార్థుల వారి స్థాయికి తగినటువంటి పుస్తకాలను చదవటం రాయటం అనే నైపుణ్యాలని తప్పకుండా పొందాలని సూచించారు.దీని కోసం 60 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.ప్రతిరోజు ఉపాధ్యాయుడు ఆయా తరగతిలోని విద్యార్థుల చేత పాఠాలని చదివించడం,రాయించడం చేయించాలని అన్నారు.మొదటి 30 రోజులు పఠన నైపుణ్యాలను పెంపొందించాలని,ఆ తర్వాత 30 రోజులు లేఖన నైపుణ్యాలని పెంపొందించాలని సూచించారు.ప్రతి నెల జరిగే కాంప్లెక్స్ సమావేశాల్లో ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ పెంచడానికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఆన్ లైన్ కోర్సులు చేయడానికి ఆసక్తి ఉన్నటువంటి ఉపాధ్యాయులకు అవకాశాలను కల్పిస్తామని,జాలి గ్రామర్ వంటి శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులకు నిర్వహిస్తామని తెలిపారు.ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతి గదిలోని పిల్లలందరి




చేత చదవడం,రాయడం అనేది తప్పనిసరిగా చేయాలని దీనికి ఆధారాలు కూడా ఉండాలని అన్నారు.దీనికోసం ఉపాధ్యాయులంతా కృషి చేయాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులంతా చక్కగా చదవడం రాయడం నేర్చుకుంటారని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ హరికృష్ణ, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యాయులు సుధీర్ రెడ్డి, పబ్బతి వెంకటేశ్వర్లు,గురుచరణ్,పఠాన్ ఖాన్,పద్మశ్రీ, అరుంధతి,షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గో టు విలేజ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

చింతలపాలెం, జూన్ 9 (ప్రజా జ్యోతి): గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ చింతలపాలెం మండల ఇంచార్జి చింతిరాల బాలచంద్రుడు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గొల్లపూడి రాకేష్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాల్లోని విద్యార్థులు, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను పొందేలా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించే ఎమ్మార్పీఎస్ దిమ్మెలను అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయాలని, జూలై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పండుగ వాతావరణంలో నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా, మండల నాయకులు చిలక యేసు, చింతిరాల రామారావు, బొంగరాల వెంకటేశ్వర్లు, అమరారపు నాగేశ్వరరావు, పిచ్చయ్య, నవీన్, కందుకూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల డిగ్రీ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు

- నాణ్యమైన విద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు
- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- నల్గొండ జిల్లా ఆర్సీఓ స్వప్న

**నాగార్జునసాగర్,జూన్ 09 ప్రజా జ్యోతి**

రాష్ట్రంలో నిరుపేద,వెనుకబడిన తరగతుల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం



స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు నల్గొండ జిల్లా ఆర్ సి ఓ,స్వప్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఆమె తెలిపిన వివరాలు ప్రకారం నిడమానూరు బాయ్స్,మద్దిరాల బాలికలు,అనంతారం,భువనగిరి బాయ్స్,కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు,ఇటీవల ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అర్హులైన బాలురు, బాలికలు,ఈసువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు,

# సమాజాభివృద్ధికి విద్యా వ్యవస్థ మూలం

## నూతన రీతులతో బోధిస్తూ యువతరాన్ని మేల్కొల్పాలి

## ఇంటర్ విద్యా సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 09(ప్రజాజ్యోతి)**

:సమాజం గాడి తప్పకుండా అభివృద్ధి దిశలో పయనించాలంటే దానికి విద్య వ్యవస్థ మూలమని, అలాంటి విద్యా వ్యవస్థ ఉపాధ్యాయులు, అధ్యాపకుల చేతిలో ఒక ఆయుధం లాగా ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అధ్యాపకులు పాత పద్ధతిలో కాకుండా నూతన రీతులలో యువతను మేల్కొల్పి, పిల్లలు ఆకట్టుకునేలా పాఠాలు బోధించి వారిని ఉన్నత స్థితిలో నిలపాలని సూచించారు.ఒక తరం నుంచి మరో తరానికి మార్పు అనేది అది ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందని గుర్తు చేశారు.విద్యార్థుల జీవితాలను రూపకల్పన చేసే అదృష్టం ఉపాధ్యాయ లోకానికి ఉంటుందన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు అభ్యసిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులు ప్రతి ఒక్కరు సంకల్పంతో పని చేయాలని సూచించారు.విద్యార్థులకు ఏఐ,ఆన్ లైన్ కోర్సులు,ఫిజిక్స్ వాలా తదితర ఇన్నోవేషన్ విధానంలో బోధన ఉండాలన్నారు.ఇంటర్ లో ఫలితాలు తగ్గిన దాని గురించి కాకుండా భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికతో ముందుకు సాగుతారనేది ఆలోచించాలని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో మార్పు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సంకల్పంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రైవేట్ కళాశాల కంటే ప్రభుత్వ కళాశాల్లోనే అధ్యాపకులకు, విద్యార్థులకు ఎక్కువ నైపుణ్యం ఉంటుందని అన్నారు.ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుందని అన్నారు.ఆయా కళాశాల వారీగా గత సంవత్సరం ఫలితాలపై అధ్యాపకులతో చర్చించి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. డిఐఈఓ బి.సులోచన రాణి మాట్లాడుతూ గత సంవత్సరం మొదటి సంవత్సరంలో 60.54 శాతం, ద్వితీయ



సంవత్సరంలో 66.83 ఉత్తీర్ణత శాతం సాధించినట్లు వివరించారు.ఈ విద్యా సంవత్సరం మరింత ఉన్నతమైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్ పి.యాదయ్య, రాజమోహన్, వెంకటరమణ రెడ్డి,విజయ నాయక్, హరిప్రసాద్, గీతాబాయి, మృత్యుంజయ, వెంకటరమణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటలో 20శాతం అదనపు నమోదు సాధించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 09(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు,కాంప్లెక్స్ హెడ్మాస్టర్లతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల,పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు పలు కీలక అంశాలపై చర్చించారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఈ ఏడాది విద్యార్థుల నమోదును కనీసం 20 శాతం పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు.గతంలో జీరో ఎన్రోల్మెంట్ విద్యార్థులు లేని కారణంగా మూతపడిన పాఠశాలలను గుర్తించి,ఈ విద్యా సంవత్సరం నుండి వాటిని పునర్ ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాకు కొత్తగా మంజూరైన 91 పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇన్ స్ట్రక్టర్లను,ఆయాలను త్వరితగతిన నియమించాలన్నారు.విస్తృత ప్రచారం నిర్వహించి ఈ కేంద్రాలలో చిన్నారులను పెద్ద సంఖ్యలో చేర్పించడంతో పాటు అవసరమైన మౌలిక వసతులను సమకూర్చాలని స్పష్టం చేశారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా గ్యాస్ కనెక్షన్లు,మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలన్నారు.ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ర్యాంపులు,వెస్ట్రన్ టాయిలెట్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.పాఠశాలలకు ఇప్పటికే మంజూరైన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్,కంప్యూటర్లు నిరంతరం పని చేసే స్థితిలో ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఇంటర్నెట్ సౌకర్యం లేని పాఠశాలల వివరాలతో తక్షణమే ప్రతిపాదనలు పంపాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను మెరుగుపరిచి,డిజిటల్ బోధన ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రాధాన్యత అని అధికారులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి బడిబాటను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు హరికృష్ణ, సూర్యనారాయణ, రేణుక దేవి, పూలన్, వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంపిణీకి సిద్ధంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు.. ఇక ముహూర్తమే తరువాయి

## మంత్రుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ

## -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## ఏళ్ల తరబడి లబ్ధిదారుల నిరీక్షణ కు తెర

**మిర్యాలగూడ, జూన్ 09,( ప్రజాజ్యోతి ):**

ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పేదవాడి సొంతింటి కల.. సాకారమయ్యే తరుణం సమీపించింది..గతంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణ పనులన్నీ సంపూర్ణంగా పూర్తయ్యాయి..త్వరలోనే రాష్ట్ర మంత్రుల సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు ఈ ఇళ్లను అధికారికంగా పంపిణీ చేస్తామన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). మిర్యాలగూడ





శివారులోని శ్రీనివాస్ నగర్ సమీపంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాన్ని మంగళవారం అధికారులతో కలిసి స్వయంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సందర్శించి, క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడలో గత కొంతకాలంగాఅసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణ పనులన్నింటినీ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించిందన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గృహ కల్ప పథకం కింద మంజూరైనా ఈ స్థలంలో గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పేరుతో 10 ఏళ్లలో మూడుసార్లు ప్రత్యేక నిధులను మంజూరు చేయించి కూడా పనులు పూర్తిచేయకుండా, కేవలం ఈ ఇళ్ళను పేదలకు చూపించి రాజకీయం చేసే ప్రయత్నాలు చేశారు అని ఏద్దేవా చేశారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు కనీసం త్రాగు నీరు, రోడ్డు, విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాలు కూడా లేకుండా ఓట్ల కోసం డ్రా సిస్టమ్ పెట్టి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గత 6 నెలలుగా నిత్యం పర్యవేక్షిస్తూ, మంత్రులు, అధికారుల సహకారంతో ఇక్కడ నివసించడానికి కావాల్సిన మౌలిక వసతులను ప్రత్యేక నిధుల ద్వారా పూర్తి చేయడం జరిగిందన్నారు. పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యుత్, తాగునీరు, రోడ్లు వంటి అన్ని మౌలిక వసతుల పనులను అధికారులు నాణ్యతతో పూర్తి చేశారని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి ఆలస్యం లేకుండా, త్వరలోనే రాష్ట్ర మంత్రుల సమక్షంలో వారి చేతుల మీదుగా అర్హులైన లబ్ధి దారులకు పూర్తి పారదర్శకంగా ఈ ఇళ్లను అందజేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలకృష్ణ , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి , దిలావర్ పూర్ సర్పంచ్ బెజ్జం సైదులు(సాయి), స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



# సాగర్ ఫోటోగ్రాఫర్‌కు అరుదైన గౌరవం

## - బెస్ట్ ఫోటోగ్రాఫర్ గా స్వతంత్ర బాబు

## - ఘనంగా అవార్డు ప్రధానం

నాగార్జునసాగర్ జూన్ 9 ప్రజా జ్యోతి

వెడ్డింగ్ ఫోటోగ్రఫీ రంగంలో తనదైన ముద్ర వేస్తూ,ప్రతిభను కనబరుస్తున్న సాగర్ ప్రముఖ ఫోటోగ్రాఫర్ స్వతంత్ర బాబుకు మంగళవారం అరుదైన గౌరవం దక్కింది.నల్లగొండ జిల్లా యూనియన్,ప్రముఖ కెనాన్ ప్రోటియా వెంకీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వెడ్డింగ్ ఫోటోగ్రఫీ పోటీలలో నాగార్జునసాగర్ ఫోటోగ్రాఫర్ స్వాతంత్ర బాబుకు ప్రతిష్టాత్మక న్రా×చీ వెడ్డింగ్ ఐకాన్ అవార్డు-2026కు ఎంపికయ్యా రు,ఈ వర్క్‌షాప్‌లో భాగంగా ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో స్వతంత్ర బాబుకు ఈ బెస్ట్ ఫోటోగ్రాఫర్ అవార్డును అందజేశారు,వెడ్డింగ్ ఫోటోగ్రఫీ రంగంలో ఆయన చూపిస్తున్న సృజనాత్మక దృక్పథం,వినూత్న శైలి,వృత్తిపరమైన నిబద్ధత మరియు అంకితభావానికి గుర్తింపుగా నిర్వాహకులు ఈ అవార్డును ప్రధానం చేశారు.స్వతంత్ర బాబు కేవలం జిల్లా స్థాయిలోనే కాకుండా,తన అద్భుతమైన డిజిటల్ ఫోటోగ్రఫీ నైపుణ్యంతో తన స్వగ్రామానికి కూడా ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టారు.జిల్లా స్థాయి పోటీలలో ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డును గెలుచుకోవడం పట్ల స్థానిక డిజిటల్ ఫోటోగ్రాఫర్లు,మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మరియు నల్గొండ జిల్లా ప్రధాన





ఫోటోగ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు.

# గురుస్వామి లేని లోటు తీర్చలేం.. కుటుంబానికి అయ్యప్ప భక్తుల అండ



**భూదాన్ పోచంపల్లి, జూన్ 9 (ప్రజాజ్యోతి):**

మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప సన్నిధానం గురుస్వామి గొలనుకొండ సురేందర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం గ్రామంలో విషాద ఛాయలు అలుముకునేలా చేసింది. ఆయన మృతి పట్ల గ్రామంలోని అయ్యప్ప సన్నిధానం మాలధారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, గురుస్వామి లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. సురేందర్ కుటుంబానికి అండగా నిలిచేందుకు గ్రామంలోని అయ్యప్ప స్వాములు కలిసి రూ.23 వేల ఆర్థిక సహాయాన్ని సేకరించి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సేవా తత్వం, భక్తి భావం, అందరినీ కలుపుకొని వెళ్లే స్వభావాన్ని స్మరించుకుంటూ నివాళులర్పించారు. కుటుంబం ఈ కష్టకాలంలో ఒంటరిగా లేదని, అయ్యప్ప భక్తులందరూ వారికి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.

గ్రామస్థులు అయ్యప్ప స్వాముల సేవాభావాన్ని అభినందిస్తూ, సురేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో హరితహారం

నాగార్జునసాగర్,జూన్ 9 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ లో మంగళవారం సాగర్ యూనిట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ పి ఎఫ్ నాగార్జునసాగర్



యూనిట్ అసిస్టెంట్ కమాండెంట్ బి రాజు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్- 99 కార్యక్రమంలో భాగంగా ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,జోన్ డిఐజి మాధవరావు ఆదేశాల మేరకు నాగార్జున సాగర్లోని ఎస్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కార్యాలయం, ఇన్స్పెక్టర్ కార్యాలయం పరిధిలో పలు మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించినట్లుగా తెలిపారు.ప్రతి వ్యక్తి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించుకునే బాధ్యత చేపడితే పర్యావరణ పరిరక్షణతో పాటు,జీవన మనుగడకు సహకారం అందించిన వారు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,ఎస్ఐలు రఘుబాబు,వెంకటేశ్వర్లు,ఏ ఎస్ఐలు పుల్లయ్య,రవీందర్,యూసుఫ్ లు జెన్కో,సాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ప్రధానోపాధ్యాయులు పిలుపు

నాగార్జున సాగర్,జూన్ 9 ప్రజా జ్యోతి

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా నాణ్యమైన విద్య అందుతుందని,తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యా యులు శేషు పిలుపునిచ్చారు, మంగళవారం నాగార్జున సాగర్ పైలాన్ కాలనీ ప్రభుత్వ మోడల్ హైస్కూల్ లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఇంటింటికీ తిరిగి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య వసతులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎంతో కృషి చేస్తోందని



అన్నారు,డిజిటల్ క్లాస్ రూమ్‌లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి సకల వసతులు మన మోడల్ స్కూల్‌లో అందుబాటులో ఉన్నాయని వివరించారు.ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు పెట్టుకోకుండా ఉచితంగా లభించే నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో కొత్తగా చేరిన చిన్నారి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా,పాఠ్యపుస్తకాలు నోట్‌బుక్కులు,పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,పాఠశాల కమిటీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దిశా కమిటీ మెంబర్ గా ఎన్నికైన తాళ్లపల్లి శ్రీలత

**భువనగిరి,జూన్ 9**

(ప్రజాజ్యోతి)దిశా,కమిటీ మెంబర్ గా భువనగిరి పట్టణానికి చెందిన తాళ్లపల్లి,శ్రీలత గౌడ్ ను నియమించిన పార్లమెంట్ మెంబర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన దిశా కమిటీ మెంబర్ శ్రీలత భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..



# రైతులకు బీజేపీ శనిలా తయారైంది: వేముల వీరేశం

హైదరాబాద్,

తెలంగాణలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు బీజేపీ ఓ శనిలా తయారైందని విమర్శించారు. తెలంగాణ బీజేపీ నేతలు.. ప్రధాని మోదీకి చెప్పి ధాన్యం కొనుగోలు చేయిస్తారని రైతులు ఎదురు చూశారని తెలిపారు. 8 మంది బీజేపీ ఎంపీలతో రైతులకు ఎలాంటి లాభం లేదని వ్యాఖ్యానించారు. రైతుల ముందు మోదీనే మోకరిల్లిన చరిత్రను బీజేపీ నాయకులు మరిచిపోయారా అని ప్రశ్నించారు.నల్ల చట్టాలని వెనక్కి తీసుకున్న చరిత్ర మోదీది అంటూ వీరేశం వ్యాఖ్యానించారు. 15వ తేదీలోపు రాష్ట్రంలో ప్రతి గింజా కొనుగోలు చేస్తామని బీజేపీ ప్రకటించాలని.. లేదంటే బీజేపీ నాయకుల ఇళ్లు ధాన్యంతో నిండిపోతాయన్నారు. రైతుల కోపానికి బీజేపీ బలికాక తప్పదని హెచ్చరించారు. తెలంగాణలో బీజేపీకి రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు.

# హోర్ముజ్ సమీపంలో కూలిన యూఎస్ ఆర్మీ హెలికాప్టర్

ఇంటర్నెట్ డెస్క్: వ

అమెరికా ఆర్మీకి చెందిన ఒక అపాచీ హెలికాప్టర్ హోర్ముజ్ జలసంధికి సమీపంలో కూలిపోయింది. హెలికాప్టర్‌లోని ఇద్దరు సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. అయితే, ఇరాన్ దాడితో అపాచీ కూలిపోయిందా? లేక మరేదైనా సాంకేతిక లోపం తలెత్తిందా? అనేది మాత్రం ఇంకా తెలియరాలేదు. ఇజ్రాయెల్, ఇరాన్‌లు పరస్పర దాడులకు దిగిన రోజే హెలికాప్టర్ కూలినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హెలికాప్టర్ కూలిన విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ధ్రువీకరించారు. పైలట్లు క్షేమంగానే ఉన్నారని అన్నారు.హోర్ముజ్‌లో ఇరాన్ దూకుడును కట్టడి చేసేందుకు అపాచీ హెలికాప్టర్‌లతో పాటు రీపర్ డ్రోన్లు, ఎఫ్/ఏ-18, ఎఫ్-35 ఫైటర్ జెట్స్‌ను యూఎస్ వినియోగిస్తోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ దాడుల్లో ఇప్పటివరకూ 42 రెండు మిలిటరీ విహంగాలను యూఎస్ కోల్పోయినట్టు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. అయితే, అపాచీ హెలికాప్టర్‌ను కోల్పోవడం మాత్రం ఇదే తొలిసారని తెలుస్తోంది.ప్రపంచంలోని అత్యాధునిక మిలిటరీ హెలికాప్టర్‌లలో అపాచీ కూడా ఒకటి. హెల్‌ఫైర్ మిసైల్స్‌తో ఇది శత్రుమూకలను టార్గెట్ చేస్తుంటుంది. యుద్ధ ట్యాంకులను కూడా ఈ మిసైల్స్ ధ్వంసం చేయగలవు. శత్రుదేశ దాడులను తట్టుకునేలా గట్టి కవచం కూడా ఈ హెలికాప్టర్‌లో ఉంటుంది. హోర్ముజ్‌లో డ్రోన్స్, ఇతర చిన్న బోట్లను టార్గెట్ చేసేందుకు యూఎస్ అపాచీ హెలికాప్టర్‌లను వినియోగిస్తోంది.

# లోక్‌సభలో టీఎంసీ చీఫ్ విప్‌గా కల్యాణ్ బెనర్జీ.. స్పీకర్‌కు మమత లేఖ

న్యూఢిల్లీ:

తృణమూల్ కాంగ్రెస్ (ఀవీజ)కు చెందిన 28 మంది లోక్‌సభ సభ్యుల్లో 20 మంది పార్టీ సుప్రీం మమతాబెనర్జీపై తిరుగుబాటు బావుటా ఎగరవేయడం, ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాసిన నేపథ్యంలో ఆ పార్టీ అధినాయకత్వం తక్షణ చర్యలకు దిగింది. లోక్‌సభలో కొత్త చీఫ్ విప్‌గా పార్టీ ఎంపీ కల్యాణ్ బెనర్జీని నియమించింది. ఈ నియమాకం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొంది. ఈ మేరకు పార్టీ చైర్మన్, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ లోక్‌సభ స్పీకర్‌కు అధికారికంగా లేఖ రాశారు.పార్టీ నూతన నియామకానికి సంబంధించిన సమాచారాన్ని పార్లమెంటు రికార్డుల్లోకి తీసుకోవాలని, ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని స్పీకర్ ఓం బిర్లాను మమతా బెనర్జీ కోరారు. నూతన నియామకం ప్రకారం పార్టీ ఎంపీలను సమన్వయం చేయడంలో కల్యాణ్ బెనర్జీ కీలక పాత్ర పోషించనున్నారు .మరోవైపు, తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని, అందుకు తగినట్టుగా సీటింగ్ ఏర్పాటు చేయాలని కోరినట్టు టీఎంసీ తిరుగుబాటు వర్గం ఎంపీ కకోలీ ఘోష్ దస్తీదార్ చెప్పారు. 20 మంది ఎంపీల సంతకాలతో స్పీకర్‌కు లేఖ పంపినట్టు చెప్పారు. లోక్‌సభలో 28 మంది టీఎంసీ ఎంపీలు ఉండగా, 20 మంది ఎంపీలు బయటకు వస్తే అనర్హత వేటు నుంచి తప్పించుకునే వీలు ంది.

# వికలాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు క్రీడలు దోహదపడతాయి

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### మిర్యాలగూడలో ముగిసిన రాష్ట్ర స్థాయి డిజబుల్డ్ క్రికెట్ టోర్నమెంట్

### విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే





మిర్యాలగూడ, జూన్ 09,( ప్రజాజ్యోతి ):

వికలాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు.మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు లోని క్లియో స్పోర్ట్స్ నందు గత కొన్ని రోజులుగా ఉత్సాహంగా సాగిన రాష్ట్ర స్థాయి వికలాంగుల (డిజబుల్డ్) క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ఘనంగా ముగిసింది.ఈ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శారీరక లోపాలు ఉన్నప్పటికీ ఆటపై ఉన్న ఇష్టంతో



అద్భుత ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్క ఆటగాడు అందరికీ ఆదర్శమని కొనియాడారు.వికలాంగులలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం, హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో గెలిచి విజేతగా నిలిచిన జట్టుకు ఎమ్మెల్యే విన్నర్స్ ట్రోఫీని అందజేశారు.రన్నరప్‌గా నిలిచిన జట్టుతో పాటు టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలను బహూకరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు, వివిధ సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# రిజైన్ చేసి హ్యాపీగా వెళ్లిపోవచ్చు... రెబల్ ఎంపీలకు టీఎంసీ ఘాటు సందేశం

న్యూఢిల్లీ:

తృణమూల్ కాంగ్రెస్ (ఀవీజ) తిరుగుబాటు ఎంపీలు పలువురు స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాయడం, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమితో కలిసి పనిచేయనున్నట్టు ప్రకటించడంపై ఆ పార్టీ అధినాయకత్వం తొలిసారి స్పందించింది. ఇది ముమ్మాటికీ నయవంచనేనని టీఎంసీ సీనియర్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ అన్నారు. మంగళవారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ద్వంద్వ వైఖరి కలిగిన వ్యక్తులు పార్టీ నుంచి వెళ్లిపోవడమే మంచిదని అన్నారు. పార్టీ పట్ల అంతగా అసంతృప్తి ఉంటే వాళ్లు రాజీనామా చేయాలన్నారు.'రెండు రకాల వ్యక్తిత్వాలు కలిగిన వ్యక్తులు వెళ్లిపోతే మాకు కూడా చాలా సంతోషం. వెళ్లిపోవాలనుకునే వాళ్లు వెళ్లిపోవచ్చు. మాకెలాంటి అభ్యంతరాలులేవు. అయితే మీరు తృణమూల్ కాంగ్రెస్ పేరును మాత్రం తీసుకెళ్ల లేరు. ప్రజలకు నిజం ఏమిటో తెలుసు, వాళ్లు మావెంటే నిలుస్తారు' అని కల్యాణ్ బెనర్జీ అన్నారు. పార్టీతో ఎవరికైనా విభేదాలుండి పార్టీలో ఇమడలేమని అనుకున్నా, ఇందుకు బదులుగా ఎవరికైనా మద్దతు ఇవ్వాలని అనుకున్నా పార్టీకి రాజీనామా చేయడం కనీస నైతిక బాధ్యత అని అన్నారు.

## లేఖ ఎందుకు బయటపెట్టడం లేదు?

తిరుగుబాటు ఎంపీలు లోక్‌సభ స్పీకరుకు లేఖ రాసి ఉంటే అందులోని సమాచారం ఎందుకు బయటపెట్టడం లేదని కల్యాణ్ బెనర్జీ ప్రశ్నించారు. 'ఎంతమంది ఆ లేఖలో సంతకం చేశారో, ఎందరు చేయలేదో నాకు తెలియదు. దీనిపై ఎవరెవరు ఏమి మాట్లాడుతున్నారో కూడా తెలియదు. లేఖ రాసిన 24 గంటల తర్వాత కూడా ఎందుకు దానిలోని విషయాలను బహిరంగం చేయడం లేదు. ఎవరూ ఆ లేఖను చూడలేదు. ఇలాంటి కీలక విషయంలో నిజాయితీ అనేది అవసరం' అని అన్నారు. తిరుగుబాటు ఎంపీలకు మరో పార్టీతో విలీనం అయ్యేంత సంఖ్యాబలం లేదన్నారు. అందువల్ల ఏ ఒక్క ఎంపీని బీజేపీ తీసుకోదని ధీమా వ్యక్తం చేశారు.

# సింగరేణిని దోచుకుంటున్న ప్రభుత్వం: బీఆర్ఎస్ ఎమ్మెల్యే

హైదరాబాద్,

సింగరేణి సంస్థ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ మండిపడ్డారు. సింగరేణి సంస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కానీ ఆ సంస్థను ప్రభుత్వమే దోచుకుంటుందని విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. జూన్ 5వ తేదీన 26 లక్షల 28 వేల మెట్రిక్ టన్నులు బొగ్గు ఉందని ప్రెస్ రిలీజ్ చేశారని వివరించారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని పేర్కొన్నారు.